కుమారశతకము

SL NO. 710

13671

కుమార శతకము

గ్రంధకర్త

మునగపాటి చిన హనుమయ్య.

శ్రీ కుమారీశతకము.

గ్రంథకర్త
మునగపాటి చిన హనుమయ్య.

శ్రీ శాభినాని ముద్రాక్షరశాలయందు ముద్రింపబడినది.
గుంటూరు.
1925.

వెల 0-1-6.

అంకితము.

క॥ జనని జనకుల విధమున
నను కృపగను చిన్నితండ్రి • నరసింహాచార్యుఁ
జననికి సౌభాగ్యమ్మకు
వినతులతో నొసగినాడ • నీ యంకితముఁ॥

ఇట్లు,

గ్రంథకర్త.

కుమార శతకము

శ్రీ మద్భక్తజనమనో
ధాముని సత్యస్వరూప ♦ ధారుణికరుణా
ధాముని నిశ్చితు నాత్మా
రాముని సేవింపుమనఘ ♦ రతమ కుమారా

క॥ పరమేశు గొలుచునప్పుడు
పరుభాషల వినెడునప్పుడు ♦ పలికెడునపుడున్
కరిమలర జదువునప్పుడు
స్థిరచిత్తముతో మెలంగ ♦ జెల్లు కుమారా

క॥ భజియింపుము పరమాత్ముని
భుజియింపుము సాత్వికములు ♦ భోజనమును వే
గజయింపు మింద్రియంబుల
త్యజియింపుము దుష్టమిత్రి ♦ తతుల కుమారా

క॥ బాలత్వమందు దుర్గుణ
పాలితుడై మదిగణించు • భవ్యాత్మకంబుల్
బాలత్వమందు సద్గుణ
శీలతగడియించి పెంప • జెల్లు కుమారా! ౧౨

క॥ ఘనతలభించిన కొలదిని
వినయము వహియించిమహిని • విహరించదగున్
ఘనతర ఫలవృక్షంబులు
గనవిల్లకై వ్రాలియుండు • గతిని కుమారా! ౧౩

క॥ మనమునగల భావములను
వినయముతో పొల్లుబోక • వినరించుచు నీ
వనినది యన్న తెఱంగున
అనయము నేయుటయె సత్యమగును కుమారా! ౧౪

క॥ ఎప్పుడు కల్లలబల్కకుమొ
కప్పుడు సూనృతమె జెప్పి • నప్పటికి జనం
బొప్పదు నీవాక్యంబుల
నెప్పకనసృతమ్ములంచు • దలచి కుమారా! ౧౫

క॥ పరపతికి హానికలిగిన
నరపతికిని జరుగదొక క్షణంబును జగముల్
పరపతిని నిల్పుకొనవలె
నిరతము సత్యంబువలనకె నేర్చి కుమారా॥ ౧౬

క॥ సత్యంబే సకలార్థము
సత్యంబేసర్వధర్మ సంబోధకమౌ
సత్యంబు ముక్తిమార్గము
సత్యంబునకన్న లేదు జగతి కుమారా॥ ౧౭

క॥ సత్యవ్రతుండు స్తుత్యుడు
సత్యవ్రతుడఖిలసుగుణ సంపద్యుతుడౌ
సత్యవ్రతుడగు సదయుడు
సత్యవ్రతమేవ్రతంబు జగతి కుమారా॥ ౧౮

క॥ భూషణమగునే రూపము
భూషణమగుసౌశీల్య హేమ భూషలు విద్యా
భూషణము భూషణంబే
భూషణరాజంబు "శాంతబుద్ధి" కుమారా॥ ౧౯

క॥ ధనదాన మొసగుకంటెను
ఘనమానవా వలువలిడుట కాంచిననట్లు పై
ఘనమన్న దాన మొసగుట
ఘనము "నిదానంబు" వీటికంటె కుమారా ॥ ౨౦

క॥ ఒరులుహాసించెడు వేళను
పరులుయలక్ష్యముగ మీరి పలికెడు వేళన్
యరులు నిందూరు వేళను
గురుతరశాంతంబు మదిని గొనుము కుమారా॥ ౨౧

క॥ క్రోధము సద్గుణశత్రువు
క్రోధమ్మున చిత్తశాంతి కుదురదు ధరణిన్
క్రోధమున బుట్టు క్రూరత
క్రోధము సాధువుల యెదుట గ్రుంగు కుమారా

క॥ తనక్రోధము ఘనశత్రువు
తనశాంతము ప్రియహితుండు తలపోయంగన్
తనదుర్భావము పాపము
తనసద్భావంబు పుణ్యతమము కుమారా॥ ౨౩

క॥ చీమను దోమను పేనను
పామును వృశ్చికము నల్లి • పాపమునకు ని
వేమాత్రము హింసించిన
భూమిని కంటకమంబున న్నా • పొందు కుమారా॥ ౧౪

క॥ కరుణింపు మఖిలజంతుల
కరుణింపుము సన్మునివ్రాత • గణముల నెల్లన్
కరుణింపుము దీనుల నెపుడు
కరుణింపుము శత్రువులను • గనిన కుమారా॥ ౧౫

క॥ దురితంబని తలపోయక
నిరతంబును భువినిజంతు • నికరంబును ము
ష్కరుఁడై హింస సేయునధముఁడు
నరకము పరమున నొందును • నమ్ము కుమారా॥ ౧౬

క॥ తనయందును పరులందును
జనులందును సకలజంతు • జాలములందున్
కనుఁగొనఁగ నాత్మ యొకఁడని
మనమున దెలిసికొని హింస • మాను కుమారా॥

క॥ విద్యయె యొసంగును వినయము
విద్యయె కలిగించు పరమ • విజ్ఞానంబున్
విద్యయె శ్రీయుం బిమ్మను
విద్యయె శిరులిచ్చు "పరుసవేది" కుమారా॥ ౨౮

క॥ చదివినవాడు సుపూజ్యుడు
చదివినవాడఖిలమునందు • సచ్చరితుడగున్
చదివిన వాడగు సదయుడు
చదువనివాడంధుడనగ • జనును కుమారా॥ ౨౯

క॥ పరులైన బంధులైనను
నిరుపేదలైన భాగ్య • నిలయులైనన్
ధరపంచములైనను భూ
సురులైన సమాన దృష్టి • జూడు కుమారా॥ 30

క॥ పరమతముల ద్వేషింపకు
పరమతధర్మముల చెడుగు • పలుకకు మెప్పుడున్
పరమతము లెన్నియున్నను
పరమునకే త్రోవలంచు • పలుకు కుమారా॥ 3౧.

క॥ లోకంబందలి వివిధా
నేక జనులలో మతము లనేకములగన౯
సాకల్యంబగు పేరిమి
నేకత్వముగాను మెలఁగు • మెప్పుడు కుమారా ॥3౭

క॥ కలియుగమున సంఘమునం
గలను మహాశక్తి యుతులు • గమనించిమహిం
గల జనులొక సంఘంబున
గలసి పవిత్రింప మేలు • గలుగు కుమారా॥ 3౮

క॥ పరుల౯ కృపగనుచుండుము
పర జనములతోడ ప్రేమ • భాషింపుమిల౯
పరనింద సేయబోకుము
పర మత సహవాసంబుకలిగి • బ్రతుకు కుమారా।

క॥ జనవాక్యమె కర్తవ్యం
బనియెడు నార్యోక్తి మనము నందుంచి మహా
జనులు యుధిష్ఠిరుంబుల
కనుకూలుడవై జయింపు • మవని కుమారా॥ 3౯

క। చలిచీమయందును, దంతా
వళమందు ఫణీంద్రునందు • వర్తిలాడును, వి
ప్రులయందు, మాలలందును
గలడల పరమాత్ముడొక్క • గతిని కుమారా।

క। పరుల ధనంబు హరించుచు
పరమాన్నము గుడిచి సౌఖ్య • పడుకంటె, యశ
స్కరమై కష్టార్జితము గు
తిరవాణిగుడువ శ్రేష్ఠ తమము గుమారా। ౩౭

క। నరుడైనను, గురుడైనను,
ధరణీశుండైన, దైవ • తముడైన, ధరా
మరుడైనను, సోమరియై
పరకష్టము దినెడువాడు • పాపి కుమారా। ౩౮

క। ధనదుని పుత్రుండైనను
జననాథుని సూనుడైన • శ్రమకోడక తా
ననిశము కష్టార్జితమును
గని బ్రతుకుట శ్రేష్ఠమైన • తెరవు కుమారా।

క॥ అనువుగొని తెచ్చి దినియెను
పరధాన్నముకంటె కష్ట ♦ పడి నిరతంబున్
తిరవాణిదారిద్ర్యమైనను
పరితృప్తింగనుట ధర్మ ♦ పథము కుమారా॥ ౧౦

క॥ సిరులున్న, ధైర్యమున్నను
పరువున్నను, బంధుజన్న ♦ పటుబలమున్నన్
గిరులున్న, నగరులున్నను
ధరయున్నను, గర్వపడుట ♦ తగదు కుమారా॥

క॥ ధనమింత నాకు గలదని
తనువు మరచి, విర్రవీగు ♦ ధనవంతులకై
దినమున్నదొకటి, వారల
ధనగర్వము శంపగలది ♦ తలప కుమారా॥ ౧౨

క॥ గర్వంబు కనుల గప్పును
గర్వము తన దోషములను ♦ గననీయదిలన్
గర్వము దుష్కర్మంబగు
గర్వము దుర్గుణము చేర్ప ♦ గలదు కుమారా॥ ౧౩

క॥ గురులకు, సద్గుణవరులకు,
పరమ పవిత్రులకు, దేశ • భక్తులకు, యతీ
శ్వరులకు హాని యొనర్చెడు
నరుడు మహాపాపియగును • నమ్ము కుమారా ।

క॥ మితిమీరుచు భాషించుచు
నతిగా భూషించు నతఁడు • యమ్ముగ బల్కు౯
అతివినయము ప్రకటించుచు
అతిడంబము జూపు కుజను • డవని కుమారా ॥

క॥ నమ్మకము జూపుచును, విన
యమ్మున బల్కుచును స్నేహమందున ఖలులై
యిమ్మహి మిత్రద్రోహము
సమ్మతితో జేయుచుందు • రజనులు కుమారా ।

క॥ జాగత్స్యంబొనరించిన
ధీరత నశియించు నాత్మ • తేజము తగ్గు౯
ఘోరములగు రోగంబుల
బారింబడి చెడును దేహ • బలము కుమారా ॥

క। ధనమా నాశము నొందను
ఘనమా యస్థిరతనొందు మానము చెడు భూ
జన నిందచుట్టుకొను, దు
ర్జనుడై జారత్వమింత • సలుప కుమారా। ౪౮

క॥ జననీజనకులు వగతురు
ఘనబంధువ్రాతైన ప్రేమ • గనరు స్వకాంతల్
మనమున కసు చింతించెద
రనయము జారుఁగు జనుల • సరిసి కుమారా।

క। పరనారీలోలుండయి
నిరతము చరియించు పరము • నీచుడు చెఱచుఁ
పరమ పవిత్రమును యశ
స్కరమగు నిజకులము • నన్నకడువు కుమారా॥ ౫౦

క॥ పరతరుణీసంగమాడయి
బరగుచు దుర్యశముగొనుచుం • బ్రతుకుట కంటెన్
పరుగిడి యొకనూతంబడి
మరణించుట రమణీయ • తమంబు కుమారా॥ ౫౧

క॥ వరియింపకు పరకాంతల
స్మరియింపకు భక్తిలేక • సర్వజనేశున్
చరియింపకు సోమరివై
హరియింపకు పరధనంబు • లవని కుమారా॥ ౨

క॥ సారాయము శిరులూడ్చును
సారాయము మైమరపును • దయ్యాన దెచ్చున్
సారాయము ఖిన్నుఁ జేయును
సారాయము ద్రాగువాడు • జముడు కుమారా॥

క॥ త్రాగిన గౌరవముడుగును
త్రాగిన కారణము లేని • కార్యము హెచ్చున్
త్రాగినవో దేహముసెడు
త్రాగిన జబ్బులు గలుగు • ధరణి కుమారా॥ ౪

క॥ త్రాగిన పరపతి భంగము
త్రాగిన జనులెల్ల జనులు • దప్పుజూచిరిలన్
త్రాగు నరుఁ వల్లు నమ్మరు
త్రాగుడు శిరులూడ్చు కీడు • దార్చు కుమారా॥

క॥ సారాయంబును ద్రావిన
సారాయము విక్రయంబు • సలిపిన మఱియున్
సారాయము ద్రావించిన
గౌరవభంగంబు నీకు • గలుగు కుమారా। ౫౭

క॥ జరయును మృతియును లేదని
కరమలరగ ధనము విద్య • గడియించవలెన్
మరణింతునంచు ప్రాజ్ఞుడు
ధరపై పేరును నొసగ • తగును కుమారా॥ ౫౮

క॥ జననీజనకుల నిత్యము
వినయమ్మున భక్తవరుని • విధమున పేర్మిన్
గని సేవించునతండే
ఘనుడు యశోధనుడు క్షేమ • కరుడు కుమారా।

క॥ ధర్మాధర్మంబులగల
మర్మంబులనెల్ల దెలిసి • మాన్యుడవై స
త్కర్మంబులాచరింపుము
నిర్మలమతి కాంక్ష లేక • నియతి కుమారా। ౫౯

క॥ పనిలేకను తినలేను
పనలేక కృశించుజనుల ॥ మానచుటకొఱకె
దినదినము తులసిప్రాసలు
పెనవేసిన ఫలము రాదు ॥ పెద్ద కుమారా ॥ ౯

క॥ తన కీశ్వరుండొసంగిన
ధనమున నిరుపేదలకు సదా ధర్మంబల్
కనికరముతో నొసంగెడు
జనుడు "దయామయుడనంగ" ॥ జనును కుమారా ॥

క॥ తనధనము తనమనంబును
తన దేహము తనదు ప్రేమ ॥ తన జీవితముం
జనములు సేవించుటకై
వినియోగించుటయె సుజను ॥ విధము కుమారా ॥

క॥ పదుగురను గౌరవించుచు
పదుగురిచే గౌరవంబు ॥ బడయుచు క్రమముం
పదుగుకు నచ్చ జెప్పుచు
పదుగుర సేవింపవలెగు ॥ పరము కుమారా ॥ ౩౬

క॥ దయఁ జూపు మెల్ల జనులను
దయ జూపినవారు నిన్ను ♦ దయఁ జూతురోగ
దయఁ జూపకున్న నీపై
దయ జూపరు పాపమెన ♦ దలచి కుమారా॥ ౬౪

క॥ ఆదరణలేక పెట్టెడు
సాదము పరమాన్నమైన ♦ చవిగలదే? భువిఁ
సాదరముగా నొసంగు వ
సాదము జావైన ముదమొ ♦ సంగు కుమారా।

క॥ కరుణింపుము నిరతము సా
దరముగ యంధతను కుంటి ♦ తనమున పిచ్చిఁ
జరచేత వ్యాధిచేతను
గరము కృశించెను జనాళి ♦ గనిన కుమారా॥ ౬౬

క॥ పలువతనంబున నిత్యము
పలుగాకులతో చరించు ♦ పాపులహృదయం
బులు నిరతము సజ్జన సే
వలు చేసినగాని బాగు ♦ పడవు కుమారా॥ ౬౭

క॥ పాలకులనవరతంబును
పాలితులను తృప్తిపరుప • పాలన పాగుఁ
పాలితుల కసహ్యంబగు
పాలన మెటునిల్చు నెటుల • ప్రబలు కుమారా॥

క॥ పాలితుల కష్టములఁ భూ
పాలురు దొలఁగించి ప్రేమ • బాలింపదగుఁ
పాలితులు భక్తిసల్పరి
పాలకులను గొల్వ ధర్మ • పథము కుమారా॥

క॥ స్వాతంత్ర్యము గురుసంపద
స్వాతంత్ర్యముఁ గొనుట జనుల • సద్ధర్మమగుఁ
స్వాతంత్ర్యము స్వారాజ్యము
స్వాతంత్ర్యము జన్మహక్కు • జగతి కుమారా॥

క॥ పరులకు దాస్యమొనర్పకు
పరదాస్యము సేయు ఘోర • పాతకమబ్బుఁ
పరదాస్యము పశుకృత్యము
పరదాస్యము యస్వతంత్ర • పథము కుమారా॥

క॥ దాస్యమున కిచ్చగింపకు
దాస్యము నీయంగనీకు • ధర్మంబు చెడుఁ
దాస్యము స్వేచ్ఛాశత్రువు
దాస్యంబిల మానవులకు • తగదు కుమారా ॥12॥

క॥ నోరార బల్కుటకు మన
సార జరించుటకు నీకు • స్వాతంత్ర్యము పరముఁ
జేరి భజించుటకైనను
దీరను బాసల కొక్క • దినము కుమారా॥ 13

క॥ అర్థంబరయక చదువుట
వ్యర్థము క్రియలేని పలుకు • వ్యర్థము పాత్రా
త్రార్థము పరుమారించుట
వ్యర్థంబని మదిని నమ్మ • వలయు కుమారా॥

క॥ తిట్టకుమెవరిని వేసటఁ
బెట్టకు దుర్జనునియైన • పెద్దలవంకఁ
బెట్టకు నామకైనను
పొట్టకు దినవెనుకువెతుక • బోకు కుమారా॥

క। నమ్మకుము జారచోరుల
నమ్మకు మనృతంబు వలుకు • నరులను మఱియున్
నమ్మకుము త్రాగుబోతుల
నమ్మకుమిల జూదగాండ్ర • నడత కుమారా। ౭౬

ఆ॥ పరనింద యాత్మభావన
పరద్రవ్యాపేక్ష పరుల • వంచించుటయున్
పరసేవ మౌర్ఖ్యముండుట
ధరణిని సద్వర్తనకు • తగదు కుమారా। ౭౭

క॥ మితభాషిత్వము సతతము
మిత మొప్ప భుజించుటయును • మిత సంతసముం
మితనిద్ర గాంచుటయు నీ
క్షితితలమున సజ్జనులకు • జెల్లు కుమారా। ౭౮

క। జారుండై చోరుండై
క్రూరుండై భూతలమున • కుటిలాత్ముండై
ధీరుండై సుతుడుండిన
తీరని శోకమున తండ్రి • తెల్లు కుమారా। ౭౯

క॥ చెప్పఁగలవాని వెంటను
అప్పఁగలవానివెంట • నరుగకు మరుగా
ముప్పు ఘటిల్లును పిమ్మట
తప్పరిగి విచారమంద తగునె కుమారా॥ ౮౦

క॥ చింతింపకు శ్రీమలోఁగవిన
సంతసమున గర్వపడకు • సౌఖ్యము దనికిన్
మంతువు చెడి నమ్మకు మా
వంతయు దేహంబుస్థిరము • టంచు కుమారా॥ ౮౧

క॥ ఘన సుక్షత్రియుఁడైనను
తన రాజ్యమునందె పూజ్యతను • గాంచు మహిన్
ఘన విద్వాంసుడు పూజ్యతఁ
గనునే దేశమున నైన • శ్రీమత కుమారా॥ ౮౨

క॥ తన తప్పు తానెఱుంగుట
ఘనులకు సుమతులకు దక్క • ఖలులకు వశమే
తనమదిని పరుని చెడుగుల
గను జనుఁడు స్వదోషములను • గనునె కుమారా॥

క॥ తెలియక జేసిన దోషము
తెలిసికొనిన పిదప మిగుల ♦ దీనుండై చిం
తిలి పశ్చాత్తాపముతో
మెలగిన నశియించు కలుష ♦ మెల్ల కుమారా!

క॥ పరమ ప్రశాంత చిత్తము
నిరతము సూనృతము ధర్మ ♦ నిరతి యుక్కృప యుఁ
పరమేశు భక్తిగలిగిన
నరుడే బ్రాహ్మణుఁ డటంచు ♦ నమ్ము కుమారా!

క॥ గుణవంతుని ఘనహృదయము
గుణపూరితమగుచు పెరుగు ♦ గురియుచునుండుఁ
గుణహీనుని హృదయము దు
ర్గుణ సంయుక్తమైన రాళ్ళ ♦ గుట్టు కుమారా!

క॥ గానముకలవాని స్నేహము
గొనవచ్చును రూకలిచ్చి ♦ గుణహీనునితో
గనుచుండెడు సాంగత్యం
బును మానుము కాసులైన ♦ బోసి కుమారా!

క॥ తెస్సగ సత్సాంగ్యముమున
నిస్సంగత్వంబు గుదురు • నియతి లభించున్
దుస్సాంగత్య మొనర్చిన
దుస్సహమగు దుష్కృతంబు తొడరు కుమారా॥

క॥ దుస్సాంగత్యము దుష్టము
దుస్సాంగత్యంబు సుజను • దుర్జను జేయున్
దుస్సాంగత్య మొనర్చి యు
శస్సం గోల్పోవ నీకు • జనదు కుమారా॥ ౮౯

క॥ శిరిగల తరుణంబున నం
దరు బంధుగులగుదురవని • దారిద్ర్యముచే
కరము కృశించెడు వేళల
వరులగుదురు బంధులెల్ల • వరుస కుమారా॥ ౯౦

క॥ నెమ్మదికుజనుల నమ్మకు
సమ్ముఖమున పొగడనమ్మి • చరించుపకు భో
గమ్ములవయి నానలికి వీ
పమ్మును దుర్యశముగనకు • జగతి కుమారా॥ ౯౧

క॥ కోరకుమీ పరధనముల
దూరకుమీ శత్రువులను ॥ దుర్జనులైనన్
జేరకుమీ దుర్మార్గుల
గూరకుమీ భోజనంబు ॥ కుక్షి కుమారా! ॥ ౨

క॥ వేడకుమీ గుణహీనుల
వీడకుమీ ప్రియహితులను ॥ వీసంబున్ నీ
వాడకుమీ దుర్భాషల.
కూడకుమీ పరసతులను ॥ కూర్మి కుమారా! ॥ ౩

క॥ పోషింపుము దీనుల న
న్వేషింపుము దీక్షబూని ॥ నీతిజ్ఞుల సం
తోషింపుము నిరతము సం
భాషింపుము సుజనవరుల ॥ ప్రాజ్ఞ కుమారా! ॥ ౪

క॥ పరమ కిరాతుంతోడను
పరధనముల మ్రుచ్చిలించు ॥ పాపుం తోడన్
పరనారీలోలురతోన్
జెలిమించిన చేటుగలుగు ॥ సరగ కుమారా! ॥ ౫

క॥ కనవలె సద్గ్రంథంబుల
వినవలె పరమేశు కథల • వీనుల తోడన్
మనవలె గౌరవయుతముగ
చనవలె సన్మార్గమునను • జనుడు కుమారా॥ ౯౬

క॥ కష్టములు గలిగినను ధన
నష్టంబే ప్రాప్తమైన • న్యాయంబని వి
స్పష్టంబగు కార్యము నీ
విష్టంబుగ నాచరింపు • మిలను కుమారా॥ ౯౭

క॥ ఆరోగ్యంబును మరువకు
మారోగ్యంబున్న నరున • కాయు నధికమౌ
నారోగ్యశీలు జీవన
మారయ సుఖమయము భూమి • నుందు కుమారా॥

క॥ పతియెడల సుతులయెడ హిత
తతులెడలను బంధువెడల • నలిదంపు ప్రేమన్
క్షితిపై ననురాగాన్విత
మతివై సంతసము మీర • మనుము కుమారా॥

క॥ కమ్మరైన కవ్వమైనను
కుదురుగ నాశింపసిరికి • కొదువయె? నవ్వే
మొసలకు దరిద్రదేవత
కదురును కవ్వంబు నిచ్చు • కలిమి కుమారా ॥౧౦౦

క॥ సకల జనులకును నీకును
సకలుడు శ్రీయాజ్ఞవల్క్య • సన్ముని కృపచే
సకలం బుపదేశించితి
సకల శుభప్రాప్తిగలుగు • సరణి కుమారా ॥౧౦౧

క॥ ధాత్రీస్థలి నాత్రేయస
గోత్రజుఁడను మునగపాటి • కులజుఁడ వ్రాసెఁ
పాత్రుఁడు శ్రీకాత్యాయన
సూత్రుఁడు చిన హనుమయాఖ్యుఁడు • కవి కు॥౧౦౨

క॥ భక్తిగ నీ శతకంబును
రక్తిగ జదువుచును వినుచు • వ్రాయుచు నిరతిన్
శక్తికొలది వర్తించిన
భుక్తియు ముక్తియును కలుగు • భువిని కు॥౧౦౩

—* సమాప్తము *—

వలయువారు :—

మునగపాటి చిన హనుమయ్య,

మునగపాడు,

పాతులూరు పోష్టు,

గుంటూరు జిల్లా.

13671